ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 18.07.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. చట్టసభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్ కల్పించే 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు నిన్న లోక్ సభలో వీగిపోయింది.
2. నారీ శక్తి వందన్ అధినియంను సమర్ధవంతంగా అమలు చేసే రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవడం ద్వారా ప్రతిపక్ష కూటమి మహిళలకు ఘోరమైన ద్రోహం చేసిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విమర్శించారు.
3. ఛార్ ధామ్ యాత్రకు ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది.
4. హార్ముజ జలసంధిలో పూర్తి స్థాయిలో నౌకల రావాణాను అనుమతిస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది.
5. ఐపీఎల్ క్రికెట్ లో అహ్మదాబాద్ నిన్న రాత్రి జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

--------------------------

## MORN. LS WOMEN'S RESERVATION

లోక్‌సభ  రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026 దిగువ సభలో ఆమోదం పొందలేకపోయింది. ఈ బిల్లు ఆమోదానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించలేదు. ఓటింగ్ సమయంలో లోక్‌సభలో ఉన్న మొత్తం 528 మంది సభ్యులలో 352 మంది మద్దతు అవసరం కాగా, బిల్లుకు అనుకూలంగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఎంపీలు ఓటు వేశారు. అవసరమైన మెజారిటీ రానందున ఈ చట్టాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని స్పీకర్ ఓం బిర్లా ఫలితాలను ప్రకటిస్తూ సభకు తెలిపారు. దీనిపై పార్లమెంటరీ

వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, ఈ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు-2026 కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026లను కూడా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే గొప్ప అవకాశాన్ని ప్రతిపక్షాలు చేజార్చాయని ఆయన ఆరోపించారు.

**S/B- KIREN RIJIJU**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లు-2026 ద్వారా పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేసి, తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్వ్యవస్థీకరించాలని, తద్వారా మహిళలకు (ఎస్సీ, ఎస్టీ మహిళలతో సహా) సీట్లు కేటాయించాలని ప్రభుత్వం భావించింది. కేంద్రపాలిత ప్రాంతాల బిల్లు ద్వారా ఇదే తరహా మార్పులను ఢిల్లీ, పుదుచ్చేరి జమ్మూ కాశ్మీర్‌లకు వర్తింపజేయాలని యోచించింది. ఈ బిల్లులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, 2029 లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతో నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయన్న ప్రతిపక్షాల ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కేరళ రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న 129 సీట్లు (23.76 శాతం), పునర్విభజన తర్వాత 195 సీట్లకు (23.87 శాతం) పెరుగుతాయని గణాంకాలతో వివరించారు. పునర్విభజన వల్ల ఎస్సీ, ఎస్టీ సీట్లు కూడా పెరుగుతాయని, దీనిని వ్యతిరేకించడం అంటే ఆయా వర్గాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అన్నారు.

**S/B - AMIT SHAH**

మరోవైపు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ బిల్లును విమర్శిస్తూ, ఇది మహిళా సాధికారతకు సంబంధించిన బిల్లు కాదని, కేవలం ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చే ప్రయత్నమని ఆరోపించారు. ఈ బిల్లు ద్వారా దళితులు, ఓబీసీలకు సామాజిక ప్రాతినిధ్యం దక్కకుండా పోతుందని, కుల గణనను పక్కన పెట్టడమే దీని అసలు ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.

**S/B – RAHUL GANDHI**

కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మంత్రి అన్నపూర్ణా దేవి డీఎంకే ఎంపీ కనిమొళి కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, ఎంపీ హేమమాలిని మొదలైన

వారు చర్చలో పాల్గొన్నారు. చివరగా, బిల్లు వీగిపోవడంతో సభ ఈ రోజు ఉదయం 11 గంటలకు వాయిదా పడింది.

**NSD**

-------------------------

**NITIN NABIN-NARI SHAKTI**

నారీ శక్తి వందన్ అధినియంను సమర్థవంతంగా అమలు చేసే రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవడం ద్వారా ప్రతిపక్ష కూటమి దేశంలోని 'సగభాగం జనాభా'కు (మహిళలకు) ఘోరమైన ద్రోహం చేసిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విమర్శించారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, సమాజ్‌వాదీ పార్టీ  మొత్తం ఇండియా (INDIA) కూటమి యొక్క అసలైన మహిళా వ్యతిరేక ముఖం మరోసారి బయటపడిందని ఆయన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా శక్తిపై జరిగిన ఈ అవమానం ఇక్కడితో ఆగదని, రాబోయే ఎన్నికల్లో తమ హక్కులను కాలరాసిన వారికి దేశంలోని తల్లులు, సోదరీమణులు తగిన గుణపాఠం చెబుతారని  ఈ ద్రోహానికి సంబంధించి పూర్తి స్థాయిలో లెక్క సరిచేస్తారని ఆయన అన్నారు.

**NSD**

-------------------------

**CHAR DHAM YATRA-REGISTRATION**

చార్ ధామ్ యాత్రకు సంబంధించిన ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిన్న ప్రారంభమైంది. మొదటి రోజే 2,713 మంది యాత్రికులు నేరుగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం ప్రారంభం కానున్న ఈ యాత్ర కోసం ముందుగానే ఈ మాన్యువల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలుపెట్టారు. అధికారిక గణాంకాల ప్రకారం, ఆఫ్‌లైన్ కౌంటర్ల ద్వారా యమునోత్రికి 683 మంది, గంగోత్రికి 690 మంది, కేదార్‌నాథ్‌కు 667 మంది  బద్రీనాథ్‌కు 673 మంది యాత్రికులు నమోదు చేసుకున్నారు. భక్తులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రత్యేక బృందాలు వివిధ ట్రాన్సిట్ పాయింట్లను సందర్శిస్తున్నాయి.

మరోవైపు, మార్చి 6న ప్రారంభమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విండో ఇంకా అందుబాటులోనే ఉంది. ఇప్పటివరకు దాదాపు 18.23 లక్షల మంది భక్తులు డిజిటల్ పద్ధతిలో నమోదు

చేసుకున్నారు. ఆన్‌లైన్  ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు రెండింటినీ కలిపి ప్రస్తుతం మొత్తం సంఖ్య 18.25 లక్షలకు చేరుకుంది. అక్షయ తృతీయ సందర్భాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 19న ఈ యాత్ర అధికారికంగా ప్రారంభం కానుంది.

**NSD**

**--------------------------**

**MEA BRIEFING**

పశ్చిమ ఆసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇరాన్ నుండి 2,361 మంది భారతీయ పౌరులను సురక్షితంగా భారతదేశానికి తీసుకువచ్చినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ రోజు వెల్లడించింది. న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్.. వీరిలో 2,060 మంది ఆర్మేనియా ద్వారా, 301 మంది అజర్‌బైజాన్ ద్వారా తిరిగి వచ్చినట్లు తెలిపారు. ఇజ్రాయెల్  లెబనాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణను భారత్ స్వాగతిస్తోందని అధికార ప్రతినిధి పేర్కొన్నారు. శాంతి దిశగా వేసే ప్రతి అడుగును న్యూఢిల్లీ ఆహ్వానిస్తుందని ఆయన అన్నారు. యునైటెడ్ నేషన్స్ 33వ వాతావరణ మార్పుల సదస్సు నుండి భారత్ తప్పుకున్నట్లు అధికార ప్రతినిధి ధృవీకరించారు. ఇందుకు సంబంధించి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, అయితే వాతావరణ మార్పుల విషయంలో తన కట్టుబాట్లను నెరవేర్చడానికి భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు.

**S/B – RANADHEER JAISWAL**

**NSD**

**--------------------------**

**MORN. US-IRAN HORMUZ OPEN**

ఇజ్రాయెల్  లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన నేపథ్యంలో, హార్ముజ్ జలసంధి వాణిజ్య నౌకల రాకపోకల కోసం పూర్తిగా తెరిచి ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాక్చీ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తూ, కాల్పుల విరమణ కొనసాగినంత కాలం హార్ముజ్ జలసంధి ద్వారా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. అయితే,

నౌకలు ఖచ్చితంగా ఇరాన్ సముద్రయాన అధికారులు నిర్దేశించిన సమన్వయ మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

**-------------------------**

**CRICKET – IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (GT), కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR)పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 86 పరుగులు చేశారు. 181 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్, 19.4 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది. ఈరోజు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో మధ్యాహ్నం 3:30 గంటలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. మరో మ్యాచ్‌లో, హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్‌ను ఢీకొంటుంది.

**NSD**

**-------------------------**

**SUDHIR MP-II 18.04.2026**

**MORN. US-IRAN HORMUZ OPEN**

Iran has declared the Strait of Hormuz is completely open to commercial traffic, coinciding with a 10-day ceasefire between Israel and Lebanon. Iranian Foreign Minister Seyed Abbas Araghchi announced the move on social media, saying the passage for all commercial vessels through Strait of Hormuz is declared completely open for the remaining period of ceasefire. However, ships must use a coordinated route set by Iran's maritime authorities. US President Donald Trump welcomed the move in a social media post but confirmed that the United States naval blockade of Iran's ports stays in place until a formal agreement is reached with Tehran.

Meanwhile, Oil prices dropped more than 11 percent following the announcement. The strait had remained largely closed in recent weeks.

The UK and France also hosted a multi-nation meeting on freedom of navigation in the Strait of Hormuz. **<><><>**

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0504**

**SUDHIR MP-I 18.04.2026**

**CHAR DHAM YATRA-REGISTRATION**

Offline registration for the Char Dham Yatra commenced yestetday with 2,713 pilgrims physically registering for the pilgrimage on the first day. The manual registration process began ahead of the yatra, scheduled to start on Sunday. According to official data, 683 pilgrims registered for Yamunotri, 690 for Gangotri, 667 for Kedarnath, and 673 for Badrinath at the offline enrolment counters. Teams are also visiting various transit points to facilitate on-site registration for devotees.

Meanwhile, the online registration window that opened on March 6 remains active, with nearly 18.23 lakh devotees having signed up digitally so far. The combined figure for both online and offline registrations currently stands at 18.25 lakh. The pilgrimage will officially begin on April 19 on the occasion of Akshaya Tritiya.

**CB/JEETENDRA/PTI/0500**

**SUDHIR MP-I 17.04.2026**

**NITIN NABIN-NARI SHAKTI**

BJP National President Nitin Nabin said that opposition alliance have committed a grave betrayal to the country's 'half population' by not allowing the passage of the Constitution Amendment Bill, which would effectively implement the Nari Shakti Vandan Adhiniyam. In a social media post he said that the true anti-women face of Congress, DMK, TMC, Samajwadi Party, and the entire INDIA alliance was once again exposed. He said that this outrage over women's power will not stop now, and in the upcoming elections, the country's mothers and sisters will teach a harsh lesson to those who trample their rights and settle the full account of this betrayal.

**CB/PRIYA/ANAND/0437**

**SUDHIR MP-I**

**18.04.2026**

**MORN. LS WOMEN’S RESERVATION**

The Constitution (One Hundred and Thirty-First Amendment) Bill 2026, intended to implement one-third women's reservation in the Lok Sabha and the legislative assembly, failed to get the nod in the Lower House. The Bill fell short of the two-thirds majority of 352, out of the total 528 members present in the Lok Sabha. During voting on the Bill, 298 MPs voted in favour of it and 230 against the bill. Lok Sabha Speaker Om Birla announced the results of the voting, saying that it is not possible to move forward with this legislation as it failed to get the required majority for its passage.

**(S/B- OM BIRLA)**

Afterwards, Parliamentary Affairs Minister Kiren Rijiju said, the other two bills, including the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026, are interlinked with the Constitution (One Hundred and Thirty-First Amendment) Bill 2026, hence, these two bills will not be moved for passage. He accused the opposition of losing the opportunity to provide reservations to the women.

**(S/B- KIREN RIJIJU)**

The Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, was intended to operationalize the one-third reservation for women in the Lok Sabha and State Legislative Assemblies through a delimitation exercise based on the latest published census. Since the Bill was defeated in the House, the two associated pieces of legislation, the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026, were not moved for passing. Later, the House was adjourned to meet again at 11 AM, **today.**

The Delimitation Bill 2026 provides for the constitution of the Delimitation Commission to undertake the exercise of delimitation, facilitating the reservation of seats for women in the Lok Sabha and the legislative assemblies. The Commission is empowered with the task to redraw parliamentary and assembly constituencies and allocate seats to be reserved for women, including women belonging to the Scheduled Castes and the Scheduled Tribes. The Union Territories Laws (Amendment) Bill, 2026 extends similar changes to Delhi, Puducherry and Jammu and Kashmir.

Earlier, Union Home Minister Amit Shah said that the government will do everything to ensure reservation for women in the Lok Sabha and the legislative assemblies of States and Union Territories. He was replying to the discussion on the Constitution (One Hundred and Thirty-First

Amendment) Bill, 2026, the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026 in the Lok Sabha. He said, the objectives of these bills are to ensure that 2029 Lok Sabha polls are held with women's reservation.

Negating the opposition's apprehensions on the delimitation exercise, the Minister said, provisions have been made in the constitution for the delimitation and this will lead to rationalisation of voters in every constituency. He said, number of seats for the Scheduled Castes and Scheduled Tribes increases with the delimitation exercise and those who are opposing the delimitation exercise, they are actually opposing the increase in the number of seats for SC and STs. He said, a narrative has been spread by the opposition that with the delimitation exercise, number of Lok Sabha seats will reduce in the southern states. Referring to the states of Karnataka, Tamil Nadu, Andhra Pradesh, Telangana, and Kerala, Mr Shah said, out of the 543 seats in these five states, the current number is 129, which comes to a percentage of 23.76. He said, after the increase, when the allocation for these five states is done after delimitation, the number of seats will rise from 129 to 195 and the percentage will be 23.87. He claimed that even a small Union Territory like Lakshadweep has the same rights as Uttar Pradesh, Gujarat, and Bihar.

Participating in the discussion, Leader of Opposition in the Lok Sabha, Rahul Gandhi, said that Nari Shakti Vandan Adhiniyam is not a women's reservation bill and it has nothing to do with the empowerment of women. He alleged that this is an attempt to change the electoral map by bringing these bills into the Parliament. Participating in the discussion, Mr Gandhi alleged that it would deprive Dalits and OBCs of their rightful place in society. Mr. Gandhi also alleged that the women's reservation bill is aimed at sidelining the caste census, asserting that it overlooks the discrimination faced by OBCs, Dalits, minorities, and women.

Union Minister HD Kumaraswamy said that women's reservation should not be viewed as a favour, but as a rightful recognition for their contribution to society. Participating in the discussion in the Lok Sabha over Nari Shakti Vandan Adhiniyam, Mr Kumaraswamy said after nearly 75 years of independence, the government has taken a historic step by ensuring fair and meaningful reservation for women in the Lok Sabha and State Legislative Assemblies. He reiterated that under the leadership of Prime Minister Narendra Modi, India is undergoing a phase of deep and meaningful transformation.

Supporting the three bills introduced by the government in the Lok Sabha, Union Women and Child Development Minister Annapurna Devi said that under the leadership of Narendra Modi, women are not just participants in the development journey of the country but also the key decision makers in shaping the nation's future. The Minister condemned the unparliamentary words used by the Leader of the Opposition, Rahul Gandhi, during his speech. Ms Devi alleged that the Opposition MPs' attempts are breaking the hopes and expectations of crores of women who are looking forward to the 33 percent reservation.

Participating in the debate, DMK MP K Kanimozhi opposed the bills, saying it is shocking that the Centre notified the women's reservation law, passed in 2023, last night. Ms Kanimozhi alleged that the government has introduced the three bills in this special sitting in order to disrupt the ongoing elections in Tamil Nadu and other states. She claimed that these bills are disguised as if they are in support of women's reservation, but are actually against the Indian federal structure.

Congress MP Shashi Tharoor said that the nation stands at the threshold where there is near unanimous political consensus in favour of women's reservation. He expressed concern that the implementation of women's reservation has been tethered to the expansion of Parliament and to numbers from the 2011 Census and an exercise of delimitation. He said that to link this to delimitation is to hold the aspirations of Indian women hostage to one of the most complex administrative exercises in India's history. Congress leader Shashi Tharoor described the Delimitation Bill as a profound shift in political power and called for extensive discussion before any decision is taken. He said delimitation based on population would further marginalise the voices of those states that provide the lion's share of resources.

Panchayati Raj Minister Rajiv Ranjan Singh said Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas has been the vision of Prime Minister Narendra Modi and the three bills are aimed at fulfilling this vision. He said the Bill provides justice to the women of the country. He accused the Congress party of not wanting to support any work that leads to social revolution.

TMC MP Kalyan Bannerjee questioned the need for special sitting of Parliament during assembly polls, terming this as unfair and unfortunate. He said the party supports women's reservation, but demanded that it has to be implemented on the present capacity of Parliament. He said there is

no need the link delimitation with women's reservation.

Dimple Yadav of Samajwadi Party said if Centre wants to provide justice to women, they should work towards education of girl children. She asked why many schools have closed in Uttar Pradesh. Harsimrat Kaur Badal of SAD demanded that women reservation must be implemented on the present capacity of Parliament without delimitation.

Anupriya Patel, the Minister of State for Health and Family Welfare, stated that this was a historic occasion to increase women's participation in nation-building.

**<><>CB/BHUPENDRA/ ANAND/SANJIV/0432**

**SWATI** **EP-I**
**17-04-2026**

**MEA BRIEFING**

The Ministry of External Affairs today informed that it has helped bring two thousand 361 Indian citizens safely from Iran to India since the outbreak of the West Asia conflict. Briefing media in New Delhi this afternoon, Ministry spokesperson Randhir Jaiswal said of these, 2,060 came through Armenia and 301 via Azerbaijan.

On the ceasefire between Israel and Lebanon, the spokesperson said India welcomes the ceasefire. He said New Delhi welcomes every step that leads towards peace.

Replying to another query, Mr Jaiswal said India has provided Bangladesh with 22 thousand metric tons of high-speed diesel in March and 38 thousand metric tons of petroleum products to Sri Lanka last month. He informed that during External Affairs Minister Dr S Jaishankar's recent visit to Mauritius, discussions took place and both countries are currently in the process of finalising a government-to-government agreement between the two countries to improve Mauritius' energy situation. He said there are existing agreements between Nepal and India, one between the Indian Oil Corporation and Nepal, under which India provides petroleum products to them. He said neighbouring countries have expressed appreciation for the uninterrupted fuel supply to them during the West Asia conflict.

On former Bangladesh Prime Minister Sheikh Hasina, the spokesperson said there is a request being examined as part of ongoing

judicial and internal legal processes. He said India will continue to engage constructively on the issue with all the stakeholders. He emphasised that the External Affairs Minister has reiterated India's desire to engage constructively with the new government.

**SUPARNA/1701 HRS**

**SUDHIR** **MP-II**
**18.04.2026**
**CRICKET - IPL**

In IPL Cricket, skipper Shubman Gill's majestic half-century propelled the Gujarat Titans (GT) to a five-wicket victory over Kolkata Knight Riders (KKR) at Narendra Modi Stadium in Ahmedabad last night. Gill shone with an 86, continuing his tremendous record in Ahmedabad. Chasing the target of 181 runs, Gujarat Titans achieved the target in 19.4 overs. Shubman Gill was declared Player of the Match. For Kolkata Knight Riders, Varun Chakaravarthy scalped two wickets while Vaibhav Arora, Sunil Narine and Ramandeep Singh took a wicket each.

This is now GT's third straight victory in the ongoing Indian Premier League (IPL), after wins against Delhi Capitals (DC) and Lucknow Super Giants (LSG). GT now have 6 points from 5 games in the IPL 2026. This propels them two places up the points table, placing them in fourth position. KKR is still finding their first win in the IPL 2026, with one point, the three-time champions remain at the bottom of the points table.

In today's fixture, Royal Challengers Bengaluru will take on Delhi Capitals at M.Chinnaswamy Stadium in Bengaluru. The match will start at 3:30PM. In another match, Sunrisers Hyderabad will face Chennai Super Kings at Rajiv Gandhi International Stadium in Hyderabad. The match will start at 7:30PM.

**CB/JEETENDRA/CRICBUZZ/0510**